తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
04 అక్టోబర్ 2026
పేజీలు : 8



Follow :

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష



- ○ త్వరితగతిన పెద్దపల్లి బస్ డిపో పనులు పూర్తి చేయాలి
- ○ ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
- ○ కూనారం రైల్వే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలి
- ○ బైపాస్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు పరిహారం అందించాలి
- ○అప్పన్నపేట,రాఘవపూర్, పెద్దపల్లి, కూనారం లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ఆదేశించారు.శనివారం పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో కొనసాగుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను, రాఘవపూర్ గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి భవనాన్ని,పెద్దపల్లి బస్ డిపో నిర్మాణ పనులను, కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.లి ఆయా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో కొనసాగుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచి, పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాఘవపూర్ గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులు పూర్తయినందున ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి భవనాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి బస్ డిపో నిర్మాణ పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. బస్ డిపోలో ప్రయాణికులు, సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలో బస్ డిపో నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్ పనులను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఈ పర్యటనలో పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, డీఈ రమణారెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, ఈఈ పీఆర్ శంకరయ్య, గోదావరిఖని డిపో మేనేజర్ కవిత, రైల్వే జేఈ జానకిరెడ్డి,ఆర్అండ్‌బీ ఈఈ భవ్ సింగ్, తహసీల్దార్ రాజయ్య, ఆర్టీసీ ఎస్ ఎం లు, రామ్ గోపాల్ రెడ్డి,శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భిక్కనూరు మండల కేంద్రంలో

# కల్లు విక్రయాల్లో ఇష్టారాజ్యం

**○కల్లు సీసాకు ఒక్కో ధర ○క్వాలిటీ ఒక్కటే అయితే ధరల్లో ఈ తేడాలెందుకంటున్న ప్రజలు**




**భిక్కనూరు అక్టోబర్ 03(జనంసాక్షి ):** భిక్కనూరు మండల కేంద్రంలో కల్లు విక్రయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకే రకమైన కల్లు సీసాకు ఒక రకంకు ఒక్క ధర ఈవిధంగా మూడు రకాల ధరలు వసూలు చేస్తున్నారంటూ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.తయారీ ఒకటే.. క్వాలిటీ ఒక్కటే అయితే ధరల్లో రూ.10, రూ.15, రూ.20 వరకు తేడాలు ఎందుకు? అంటూ ప్రజలు నిలదీస్తున్నారు.
గ్రామంలో కల్లు విక్రయాల పేరుతో ధరల విషయంలో ఎలాంటి నియంత్రణ లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నది. దీనిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

**స్వచ్ఛమైన ఈఈత కల్లు ఎక్కడ?**

ప్రకృతి సహజసిద్ధంగా గీసిన కల్లు ఒక్కటే మేలు జరిగేది, కానీ వ్యాపార పరంగా కృత్రిమ కల్లు తయారుచేస్తూ ఈవిధంగా మూడు రకాలుగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ఆదాయ వనరులుగా మలుచుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటం, దీనిని బట్టి చూస్తుంటే వైన్ షాప్ లో వివిధ రకాల బ్రాండ్లతో ఉన్న మందు సామాన్య ప్రజలకు వైన్ షాప్ లాంటి కల్లు దుకాణాలు దర్శనమిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తులో వ్యవహరిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు!

**బెల్ట్ షాపులపై పర్యవేక్షణ ఏదీ?**

భిక్కనూరు మండల పరిధిలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.నిబంధనలను అమలు చేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా లేదా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.
కల్లు విక్రయ కేంద్రాల్లో ధరలపై నియంత్రణ,విక్రయ విధానాలు, నిబంధనల అమలు వంటి అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం ఉంటేనే ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఏర్పడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు భిక్కనూరు గ్రామంతో పాటు మండల పరిధిలోని కల్లు విక్రయ కేంద్రాలు,బెల్ట్ షాపులపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
ధరల్లో తేడాలకు అసలు కారణమేంటో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

- ○ స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో రూ.1.15 కోట్లతో చైతన్య జ్యోతి పెట్రోల్ పంపు
- ○ మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు
- ○ పెద్దపల్లి నియోజకవర్గంలో 15,715 స్వశక్తి సంఘాలకు రూ.33.42 కోట్ల రుణాలు
- ○ మహిళల ఆర్థికాభివృద్ధికి ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు, చిరు వ్యాపారాల్లో అవకాశాలు
- ○ యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి
- ○ సుల్తానాబాద్ లోని భూపతిపూర్ వద్ద ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, మహిళల స్వావలంబన దిశగా తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం మండలం లోని భూపతిపూర్ గ్రామంలో స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో సుమారు రూ.1.15 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన చైతన్య జ్యోతి పెట్రోల్ పంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో,కలిసి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు,పెట్రోల్ పంపులు ఏర్పాటు చేయడంతో పాటు చిన్న దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, స్కూల్ యూనిఫామ్‌ల కుట్టు కేంద్రాలు తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.పెద్దపల్లి నుంచి

మిగతా 2లో

# రోడ్డు వెడల్పులో నష్టపోతున్న వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయం చేయాలి

## అధైర్యపడొద్దు అండగా ఉంటాం: డీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్

**చిగురుమామిడి అక్టోబర్ 03(జనంసాక్షి):** కొత్తపెల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రహదారిలో ముల్కనూరు నుండి హుస్నాబాద్ వరకు ఇండ్లు కోల్పోతున్న వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ బాధితులతో చర్చించి వారు కోల్పోతున్న నివాస గృహాలకు భూములకు మూడు రెట్ల పరిహారం అందించి సముచిత న్యాయం చేయాలని చిగురుమామిడి మండల కేంద్రం లో నిరాహార దీక్ష చేస్తున్న బాధితులను కలిసి వారికి న్యాయం చేయాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం వారికి మద్దతు తెలిపిన అనంతరం రవీందర్ మాట్లాడుతూ బాధితులు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం ఆదుకునే వరకు బిఎస్పీ పార్టీ అండగా ఉంటుందని రవీందర్ గౌడ్ హామీ ఇచ్చారు.నాలుగు వరుసల రహదారి నేషనల్ హైవే రోడ్డు కాదని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉంటే అక్కడక్కడ రోడ్డు వెడల్పు తగ్గించవచ్చని తెలిపారు.తాతల ముత్తాతల కాలం నుండి అక్కడే నివాసం ఉంటూ వారు బతుకుతున్నారని, ఒక చిగురు మామిడి మండల కేంద్రంలోని 300పేదల మధ్య తరగతి ఇండ్లు కోల్పోవడం చాలా బాధాకరమని, బాధితులకు న్యాయం చేయకపోతే కనీసం మంత్రి డి పి ఆర్ మార్చాలని, బైపాస్ రోడ్డు ద్వారా ఏర్పాటు చేయాలని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. కొన్ని నేషనల్ హైవే రూట్ లలో డిపిఆర్ మార్చిన సందర్భాలు ఉన్నాయన్నారు.ఒంటెద్దు పోకడ పోతే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ప్రజలు చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సుధాకర్, చిగురుమామిడి బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు శ్రవణ్ కుమార్,బాధితులు ఉన్నారు.



# పిల్లల బాధ్యతను గుర్తుచేసిన 'తిరగబడ్డ మమకారం'..

## - లఘు చిత్రాన్ని ఆవిష్కరించిన డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ రమేష్..

గోదావరిఖని, జనంసాక్షి: తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తిపాస్తులను అనుభవిస్తూ, వారిని వృద్ధాప్యంలో వృద్ధ, అనాథాశ్రమాలకు పంపుతున్న కుమారులకు 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం గుణపాఠంగా నిలుస్తుందని పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో 'తిరగబడ్డ మమకారం' సందేశాత్మక లఘుచిత్రాన్ని యూట్యూబ్‌లో లాంఛనంగా విడుదల చేసి, అనంతరం కళాశాల విద్యార్థులకు స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆలనాపాలనా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదేనని, అందుకు వృద్ధులకు బాసటగా ప్రత్యేకమైన చట్టం ఉందన్నారు. యువతకు బాధ్యతను గుర్తుచేసే విధంగా చక్కటి సందేశంతో లఘుచిత్రాన్ని రూపొందించారని చిత్ర యూనిట్ ను అభినందించారు. సందేశాన్ని అందించేందుకు తగిన వయసు యువత ఉన్న కళాశాలను ప్రదర్శనకు ఎంపిక చేసుకోవడం సందర్భోచితమన్నారు. మరిన్ని సందేశాత్మక లఘు చిత్రాలు రూపొందించాలని యూట్యూబర్స్ కు సూచించారు. లఘుచిత్రంలో మేజిక్ రాజా, రజిత నటన అద్భుతంగా ఉందని, మేజిక్ రాజా తన నట విశ్వరూపాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. నటీనటులు పోతు శంకరయ్య, సతీష్, శ్రీలత, సిరిపురం శ్రీనివాస్, అంజిబాబులను అభినందించారు. దర్శకుడు చంద్రపాల్ కేవలం మొబైల్ ఫోన్‌తోనే చిత్రీకరణ, డబ్బింగ్, రీ-రికార్డింగ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. దర్శకుడు చంద్రపాల్ మాట్లాడుతూ సమాజహితమైన సందేశాత్మక చిత్రాలను నిర్మించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ ప్రయత్నానికి సహకరిస్తున్న కళాకారులు, పురప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల బాధ్యులు అతిథులను మర్యాదపూర్వకంగా సత్కరించగా, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్‌రావు, ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్‌కుమార్ దామెర, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సాంబశివరావు, లెక్చరర్లు సుబ్బారావు, ఉషారాణి, ఇప్టా జాతీయ సమితి సభ్యులు కవ్వంపల్లి స్వామి, కన్నం లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, పందిళ్ల శ్యామ్‌సుందర్, కె.ఎస్.వాసు, రాంశంకర్, జబ్బర్‌ఖాన్, సినీ దర్శక, నిర్మాత నరేష్‌వర్మ, మొగరం గట్టయ్య, మేజిక్ హరి, శశి, వేముల అశోక్, జక్కని శ్రీలత, దామెర రాజేష్, కాసిపాక రాజమౌళి, వాసు, బీర్క లక్ష్మణ్, దేవా తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ పాటించకుండా ఎన్పీడీసీఎల్ చెక్కు పంపిణీ..!

## అడిషనల్ కలెక్టర్ కు గుండారం సర్పంచ్ ఫిర్యాదు

**కమాన్ పూర్, అక్టోబర్ 03, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ పంచాయతీలో ప్రోటోకాల్ మిస్సింగ్ వ్యవహారం చోటుచేసుకుంది..!. గుండారం గ్రామ శివారు రాజాపూర్ కు చెందిన రైతు గడ్డి ముత్యాలు కు చెందిన ఎద్దు గత తేది 19-01-2026 న విద్యుత్ షాక్ తో మృతి చెందగా, దానికి నష్టపరిహారంగా ఎన్పీడీసీఎల్ సంస్థ 40,000 రూపాయల చెక్కును మంజూరు చేసింది. అయితే ఈ చెక్కును తేది 01-10-2026న గ్రామపంచాయతీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, సర్పంచ్ కు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానం లేకుండా పంపిణీ చేసి, మీడియా ద్వారా ప్రచారం చేసుకున్నారని గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు ఆరోపించారు. గ్రామ పంచాయతీని, సర్పంచ్ ను కించపరిచే విధంగా వ్యవహరించిన అధికారులపై విచారణ జరిపించాలని, భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ కి ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ పోచాలు తెలిపారు.





# కళ్యాణలక్ష్మి ప్రదాత కేసీఆర్..

**- రామగుండంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..**

**- 16.78 లక్షల పేద కుటుంబాలకు వెలుగులు నింపిన మహానాయకుడు..**

**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**

**- ప్రస్తుత ప్రభుత్వంలో కళ్యాణలక్ష్మి అమలుపై తీవ్ర ఆందోళన..**

**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసానిచ్చి 'కళ్యాణలక్ష్మి' పథకం ద్వారా వెలుగులు నింపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ సారథి చంద్రశేఖర్ రావుకే దక్కుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. శనివారం రామగుండం నియోజకవర్గంలో మహిళలు, బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి నిర్వహించిన పాలాభిషేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ?ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఒకప్పుడు లంబాడీ తండాలతో పాటు పేద కుటుంబాల్లో ఆడపిల్ల పుడితేనే పెళ్లి భారం ఎలా మోయాలని భయపడే పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. పేదల ఆకలి చావులు, ఆత్మహత్యలు లేని తెలంగాణను చూడాలని, ప్రతి పేదింటికీ సంక్షేమ ఫలాలు అందాలనే మానవీయ కోణంలో ఆలోచించి కేసీఆర్ 'కళ్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్' వంటి అద్భుత పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. ?16.78 లక్షల కుటుంబాలకు లబ్ధి:గడిచిన పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16 లక్షల 78 వేల పేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందిందని తెలిపారు. ఆ పదేళ్ల కాలంలో ఏ పేదవాడికీ తమ ఇంట్లో ఆడపిల్ల పెళ్లి భారం కాలేదని, ఎంతో సంతోషంగా పెళ్లిళ్లు జరిపించుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో నిలిచిన ఆర్థిక సాయం: అయితే, ప్రస్తుత పాలనలో గత రెండున్నరేళ్లుగా కళ్యాణలక్ష్మి పథకం అమలు కాక పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు రావాల్సిన హక్కుల కోసం కోర్టు తలుపులు తడిట్టినా ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే కళ్యాణలక్ష్మి పథక ప్రదాత కేసీఆర్ కు కృతజ్ఞతగా రామగుండం నియోజకవర్గ మహిళా లోకమంతా ఏకమై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ మార్కు సంక్షేమ పాలన రావాలని నియోజకవర్గ పేద ప్రజలు, మహిళలు బలంగా కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా.1లో ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఏరియా-1 పరిధిలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఫుట్ బాల్ పోటీలు శనివారం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఏరియా సేఫ్టీ ఆఫీసర్ (ఇంచార్జ్ ఎస్.ఓ.టు.జీఎం) ఎస్. సాయి ప్రసాద్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని, కరచాలనం చేస్తూ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్. సాయి ప్రసాద్ మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో, క్రమశిక్షణతో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ క్రీడలకు ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని, రామగుండం ఏరియా నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో, ముఖ్యంగా కోల్ ఇండియా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ పోటీల్లో ఆర్.జి-1 పరిధిలోని వివిధ గనులు, విభాగాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ గౌరవ కార్యదర్శి జి. హనుమంతరావు, సిఎంఓఏఐ ప్రతినిధి సి.హెచ్. రాజన్న, ఐటీయూసీ నాయకులు రంగు శ్రీను, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గాండ్ల రాజయ్య, కెప్టెన్ సామల సత్యనారాయణ, వివిధ గనుల క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సౌర విద్యుత్‌తో కాంతిరేఖలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనంసాక్షి)**
పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడానికి సౌర విద్యుత్ ఎంతో ప్రయోజనకరమని రెడ్కో జిల్లా మేనేజర్ మనోహర్ అన్నారు.శనివారం పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వేములవాడలో సేవా సేతు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,రెడ్కో, ఎన్పీడీసీఎల్,ఆర్ఈసీల సంయుక్త ఆధ్వర్యంలో వేములవాడలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై అవగాహన కార్యక్రమంలో రెడ్కో జిల్లా మేనేజర్ మనోహర్, ఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ,ఏడి గంగాధర్, ఏఈ సిద్దార్థ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు.అక్టోబర్ 1 నుంచి 3 వరకు ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉమ్మడి ఐదు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మనోహర్ తెలిపారు. సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు, బ్యాంకర్లు, వెండర్లను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వినియోగదారుల సాంకేతిక, ఆర్థిక సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేస్తున్నామని చెప్పారు. స్పాట్ రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.పీఎం సూర్యఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. 1 కిలో వాట్‌కు రూ 30 వేలు,2 కిలోవాట్లకు రూ 60 వేలు,3 కిలోవాట్లకు గరిష్టంగా రూ 78 వేల వరకు సబ్సిడీ వర్తిస్తుందని వివరించారు.సొంత అవసరాలకు వినియోగించుకున్న తర్వాత మిగిలిన విద్యుత్‌ను నెట్ మీటరింగ్ విధానం ద్వారా డిస్కంకు అందించవచ్చన్నారు. ఇందుకు సంబంధించిన నగదు వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందన్నారు.తెలంగాణలోనే మొట్టమొదటి పీఎం కుసుమ్ 2 మెగావాట్ల ప్రాజెక్టును వేములవాడ నియోజకవర్గం లోని నాగారంలో విజయవంతంగా ప్రారంభించామని మనోహర్ తెలిపారు. అనంతరం రెండో, మూడో ప్లాంట్లను కోరెంలో ఏర్పాటు చేయడం విశేషమన్నారు. వేములవాడ, సిరిసిల్ల ప్రాంత ప్రజలు పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ వైపు అడుగులు వేసి కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.



## గడిపెల్లి శ్రీనివాస్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, అక్టోబర్ 03, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లామంథని పట్టణంలోని మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన గడిపెల్లి శ్రీనివాస్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభినందించారు. రెండు రోజుల క్రితం జరిగిన మైత్రీ ఆటో యూనియన్ ఎన్నికల్లో శ్రీనివాస్ విజయం సాధించారు. ఈక్రమంలో శనివారం పట్టణంలోని రాజగృహలో శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. మైత్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, యూని యన్‌కు అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.




## విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు

### అడవి జంతువుల వేటకు ప్రమాదకర పద్ధతులు ఉపయోగిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు

**గంభీరావుపేట అక్టోబర్ 03 (జనంసాక్షి);**
పంట పొలాల వద్ద అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు విద్యుత్ తీగలు అమర్చవద్దని సీఐ ఓదెల వెంకటేష్ రైతులకు సూచించారు. శనివారం గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవి జంతువులను వేటాడేందుకు నాటు బాంబులు, విద్యుత్ తీగలు, గుంతలు వంటి ప్రమాదకర పద్ధతులను ఉపయోగించరాదని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల వన్యప్రాణులతో పాటు అమాయక రైతులు, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదకర పద్ధతులకు పాల్పడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల పంట పొలాల వద్ద అమర్చిన విద్యుత్ తీగల కారణంగా కౌలు రైతు దంపతులు మృతి చెందిన ఘటనను దృష్టిలో ఉంచుకుని ఈ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులు, వేటగాళ్లు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సమావేశంలో సీఐ వెంకటేష్, ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గల్ఫ్ మృతుడి అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



**మల్లాపూర్ అక్టోబర్ 2 ( జనంసాక్షి)**
గత నెల 24న గల్ఫ్ దేశమైన కథర్ లో మృతి చెందిన కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం నడికుడ గ్రామానికి చెందిన తలరి ముత్తన్న మృతదేహం ఈరోజు స్వగ్రామానికి చేరుకోగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు గ్రామంలో మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జలపతి రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కథలాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా వెలిచాలా సత్యనారాయణ

**కథలాపూర్ అక్టోబర్ 3 జనంసాక్షి**
కథలాపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కథలాపూర్ గ్రామానికి చెందిన వెలిచేల సత్యనారాయణ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నందయ్య జారీ చేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పబ్బ శ్రీనివాస్, వేగ్గారాపు శ్రీహరి, కార్యదర్శులుగా సత్యనారాయణ గౌడ్, గడ్డం చిన్నారెడ్డి,నడిపి అంజన్న,సహాయ కార్యదర్శులు కృష్ణ చారి, మధు, రాజేశం, రమేష్ యాదవ్, మల్లేశం తిరుపతిరెడ్డి నియమించడం జరిగింది నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్యవర్గం శనివారం రోజు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని కలవడం జరిగింది. వీరిని ఎమ్మెల్యే అభినందించి పార్టీ శ్రేయస్ కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించడం జరిగింది. వీరితోపాటు సీనియర్ నాయకులు చైర్మన్ పుంద్రా నారాయణరెడ్డి తోట్ల అంజయ్య లింగారావ్ కాయితీ నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా.. గండు కృష్ణ మూర్తి, కానుగంటి శ్రీనివాస్..

**గోదావరిఖని, జనంసాక్షి :**




పిఆర్టియు టిఎస్ పెద్దపల్లి జిల్లా శాఖకు రాబోయే రెండు సంవత్సరాల కాలానికి నూతన జిల్లా కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల లో గండు కృష్ణ మూర్తి జిల్లా అధ్యక్షులు గా,కానుగంటి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ప్రత్యర్థుల పై ఘన విజయం సాధించారు.గతంలో కూడా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గా పనిచేయడం జరిగింది.అంతకు ముందు జరిగిన జిల్లా సర్వ సభ్య సమావేశం లో ముఖ్య అతిధులు గా హాజరు అయిన రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ లు మాట్లాడు తూ రాష్ట్రము లో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘము అయిన పి ఆర్ టి యు టీఎస్ అనేక సమస్య ల సాధన లో ముందుండి ఉపాధ్యాయ సంక్షేమ మే ధ్యేయం గా పని చేస్తోంది అన్నారు. త్వరలో పి. ఆర్. సి. ఇప్పిస్తాము అని, వచ్చే వేసవి లో బదిలీ లు, పదోన్నతి షెడ్యూల్ ఇప్పిస్తామని అన్నారు. పెద్ద పల్లి జిల్లా కార్యకర్తలు సంఘము పెన్నంటి ఉండి ఐక్యత ను చాటారని, గత టర్మ్ విజయవంతం గా ముగిసింది అని రాబోయే కాలం లో సంఘ అభ్యున్నతి కి ప్రతి ఒక్కరూ కృషి చేయండి అని అన్నారు.అనంతరం ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఎన్నికల అధికారులు గా జగిత్యాల జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, హాజరు కాగా, హన్మకొండ, వరంగల్ జిల్లా ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, శ్రీహరి, మహేందర్, ఉపేందర్ రెడ్డి, జిల్లా రాష్ట్ర, మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ లో సత్తా చాటిన కమాన్ పూర్ విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక

**కమాన్ పూర్, అక్టోబర్ 05, (జనంసాక్షి) :**



సిరిసిల్లలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలికల క్రికెట్ పోటీలలో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచింది. కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం. నిత్య అద్భుత ప్రదర్శనతో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్, విద్యార్థిని నిత్యను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని వెనుక ఉండి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ బండి రేణుక ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నిత్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## రోంపికుంటలో షేర్ సర్టిఫికెట్ల పంపిణీ

**కమాన్ పూర్, అక్టోబర్ 03, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రోంపికుంట గ్రామంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించినారు. అనంతరం ఆసక్తిగల సభ్యులకు షేర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సీఈవో తిమ్మరాజు సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్, ఆదివరాహస్వామి డైరెక్టర్ కుందారపు శంకర్, ఏఎంసీ డైరెక్టర్ గుమ్మడి వెంకన్న, మాజీ సర్పంచ్ కటకం రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



జనంసాక్షి

# ఏఎంసి చైర్మన్ పదవి బొప్పాపూర్ స్థానికునికే ఇవ్వాలి

## బొప్పాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల డిమాండ్

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 03, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఏఎంసి చైర్మన్ పదవికాలం ముగియడంతో నూతన చైర్మన్ నియామకానికి సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ సారి ఏఎంసి చైర్మన్ పదవిని బొప్పాపూర్ గ్రామానికి చెందిన స్థానికుడికే ఇవ్వాలని బొప్పాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా వైస్ చైర్మన్ కొండాపురం వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చల్ల పద్మారెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మొడుసు నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి నీరటి భాను మాట్లాడుతూ బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఏర్పాడినప్పటి నుంచి వివిధ గ్రామాలకు చెందిన వారికి చైర్మన్ పదవి దక్కిందని, అయితే బొప్పాపూర్ గ్రామనికి చెందిన వారికి ఇప్పటివరకు అవకాశం రాలేదని తెలిపారు. ప్రస్తుతం ఏఎంసి చైర్మన్ పదవికి జనరల్ రిజిస్ట్రేషన్ వచ్చినందున, ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న బొప్పాపూర్ గ్రామానికి చెందిన అర్హులైన



స్థానిక నాయకులకు ఈసారి అవకాశం కల్పించాలని కోరారు. స్థానిక కార్యకర్తలను పక్కనపెట్టి ఇతర గ్రామాలకు చెందిన వారికి పదవి కేటాయించే ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎలాంటి పదవులను ఆశించకుండా పనిచేసిన స్థానిక కార్యకర్తల సేవలను పార్టీ అధిష్ఠానం గుర్తించాలని, బొప్పాపూర్ గ్రామానికి చెందిన స్థానికుడికి ఏఎంసి చైర్మన్ పదవి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. స్థానికుల డిమాండ్‌ను పరిగణలోకి తీసుకోకుండా ఇతర గ్రామాలకు చెందిన వారికి పదవి కట్టబెడితే, బొప్పాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ముకుమ్మడిగా రాజీనామా చేసే పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా బొప్పాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం స్థానికుల ఆకాంక్షలను గౌరవించి ఏఎంసి చైర్మన్ పదవిని బొప్పాపూర్ గ్రామానికి చెందిన అర్హుడైన స్థానిక నాయకుడికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొంగరి కిష్టారెడ్డి, కార్యకర్తలు ఏలూరి శ్రీనివాస్, అరికల రామచంద్రం, ఇల్లెందుల రాజిరెడ్డి, పని దేవరాజు, మొడుసు పద్మారెడ్డి, మరుపాక బాల పోషయ్య, బుర్రవేణి ఎల్లయ్య, కొండాపురం మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు తొలగించాలని రైతుల నిరసన

ముస్తాబాద్ అక్టోబర్ 03 (జనం సాక్షి ) అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వరి పంటలు వేసాం చేతికందే తరుణంలో కరెంటులో వోల్టేజ్ సరఫరాలో అంతరాయం తో చేతికందే పంటలు ఎండుతున్నాయని ముస్తాబాద్ చెందిన రైతులు సేస్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ముస్తాబాద్, మద్దికుంట శివారు లో ఉన్న వ్యవసాయ బావుల వద్ద వేసిన వరి పంట కరెంటు సమస్యతో ఎండుతున్నాయని ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురావడానికి కరెంట్ ఆఫీస్ కి రాగా ఏ,ఈ, లేనందున ఆఫీసు ముందు కూర్చొని నిరసన చేస్తున్నామన్నారు. తమకు కరెంటు సమస్యను పరిష్కరించకుంటే చేతికందే పంటలు దక్కకుండా పోతాయని రైతుల కష్టాలను అర్థం చేసుకొని నోవోల్టే సమస్యతో పాటు నాణ్యమైన కరెంటు ఇస్తూ




సమయపాలన పాటించాలని అధికారులను కోరారు. సెస్ ఏఈ ఫోన్ చేస్తే లవటం లేదు. స్పందన లేదు సెస్ డైరెక్టర్ ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకున్నాడు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి. ప్రభుత్వం కంటే సెస్ మంచి ఉండే అనే రైతుల సమాధానం కార్యక్రమంలో ఎదురు చత్రపతి రంజాన్ దేవయ్య కుంట తిరుపతి ఇదునూరి దేవయ్య అబ్రివేని లక్ష్మణ్ వరద బాలయ్య ఎదునూరి లక్ష్మీపతి బాలయ్య తో పాటు పలు రైతులు పాల్గొన్నారు

# రామగుండం ఏరియా-2లో స్పెషల్ క్యాంపెయిన్ 6.0

**పరిసరాల పరిశుభ్రతతోనే**

**ఆరోగ్యకరమైన వాతావరణం**

**ఉద్యోగులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించిన**

**ఏరియా జీఎం టి. లక్ష్మీపతి గౌడ్**

**యైటింక్లైన్ కాలనీ, (జనంసాక్షి) అక్టోబర్ 3:** కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు సింగరేణి రామ గుండం ఏరియా-2లోని ఓసీ-3 ప్రాజెక్ట్ కార్యాలయంలో శనివారం స్పెషల్ క్యాం పెయిన్ 6.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో నిండి ఉంటే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. కేవలం కార్యక్రమాలు నిర్వహించి, మాటలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, కార్యాలయం, పరిసరాలతో పాటు తమ టేబుల్ మీద కూడా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అలాగే ఉద్యోగులు తమ పరిధిలోని పనులు, ఫైళ్లను సకాలంలో పూర్తి చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సింగరేణి ప్రగతితో పాటు రాష్ట్ర, దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు. అనంతరం ఉద్యోగులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రాజెక్ట్ కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఓసీ-3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్ఈ (సివిల్) బాలరాజు, పర్సనల్ హెచ్ఓడీ ఎన్.




వేణుగోపాల్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, అకౌంట్స్ మేనేజర్ తిరుపతిరెడ్డి, పర్చేస్ ఆఫీసర్ విపిజె వెంకటేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శాంసన్, జీఎం కార్యాలయ అధికారులు, ఓసీ-3 కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ యూనివర్సిటీలో

## ఎన్ఎస్ఎస్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ ఎంపికలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 జనం సాక్షి:**
తెలంగాణ యూనివర్సిటీలో శనివారం ఎన్ఎస్ఎస్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల కార్యక్రమానికి రీజినల్ డైరెక్టర్ హాజరై ఎంపికల ప్రక్రియను పర్యవేక్షించారు. తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలలకు చెందిన ఎన్ ఎస్ ఎస ప్రోగ్రామ్ అధికారులు ఎంపికల కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రీ రిపబ్లిక్ డే ఎంపికలలో భాగంగా వాలంటీర్లకు శారీరక దారుఢ్యం, పరేడ్ మరియు మార్చింగ్ నైపుణ్యాలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వం వంటి వివిధ అంశాల్లో పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. బ్రహ్మారాంబిక, డా. అతిక్, డా. ఎన్. స్వామి, డా. సి. హెచ్. శ్రీనివాస్, డా. నర్సయ్యతో పాటు యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మెడల్స్ సాధించిన అల్లిపూర్ విద్యార్థులు

**రాయికల్ అక్టోబర్ 3 జనంసాక్షి :**
ఈ నెల 2వ తేదీన కోరుట్ల లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలోఅల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న బి.అనన్య అండర్ 12 విభాగంలో 300 మీటర్లలో సిల్వర్ మెడల్, పి. జశ్వంత్ అండర్ 16 విభాగంలో లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ కుమార్, పి డి క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. జిల్లా స్థాయి లో మెడల్ సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.




## జనంసాక్షి కథనానికి స్పందన

### - ఖాసీంపేట ఆలయంలో టోకెన్ విధానం అమలు

**గన్నేరువరం, అక్టోబర్ 03 (జనంసాక్షి):**
ప్రముఖ పుణ్యక్షేత్రం ఖాసీంపేట శ్రీ స్వయంభూ మానసా దేవి ఆలయ అన్నదాన సత్రంలో మహిళల పట్ల సిబ్బంది అసభ్యంగా ప్రవర్తించారని శనివారం జనంసాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి ఆలయ కమిటీ వెంటనే స్పందించింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఇకపై ఎలాంటి తోపులాట, అసౌకర్యం జరగకుండా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శనివారం నుండి అన్నప్రసాదాన్ని టోకెన్ విధానంలో మాత్రమే ఇవ్వాలని ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి నిర్ణయించారు. దర్శనం క్యూలైన్లో భక్తులకు ఉదయం 11 నుండి 12 గంటల మధ్య టోకెన్లు ఇస్తారని, టోకెన్ ఉన్నవారికే భోజనం పెడతారని ప్రకటించారు. అలాగే మహిళా భక్తుల ఫిర్యాదు నేపథ్యంలో అన్నదాన సత్రం వద్ద మహిళా సిబ్బందిని నియమించే అంశాన్ని పరిశీలిస్తామని, వాహనాలకు ఉచిత పార్కింగ్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నే చంద్రయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


అన్నదాన సత్రంలో మహిళల పట్ల
అసభ్యకర ప్రవర్తన






# కాంగ్రెస్ వి డైవర్షన్ రాజకీయాలు

❍రాజన్న ఆలయం పున ప్రారంభం ఎప్పుడు ?

❍ తేదీ ప్రకటించాలని సవాల్

❍ మిడ్ మానేరు బాధితుల పరిహారం బకాయిలు వెంటనే చెల్లించాలి

❍ భూకబ్జా ఆరోపణలు నిరాధారం..

❍ ఆర్ టి ఐ వివరాలు బహిర్గతం చేయాలి

❍ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

**వేములవాడ, అక్టోబర్ 3(జనంసాక్షి):**
కాంగ్రెస్ వి పూర్తిగా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్ఛార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్లలో ప్రెస్ మీట్ పెట్టి చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆది శ్రీనివాస్‌కు మాట్లాడే వాక్చాతుర్యం, ప్రతిభ ఉన్నప్పటికీ, ఆచరణలో పనిచేసే శక్తి లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు బాధ్యతాయుతంగా ప్రవర్తించకుండా, సత్యదూరమైన మాటలతో ప్రజలను మభ్యపెడుతూ డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధానంగా మిడ్ మానేరు ముంపు గ్రామాల బాధితుల సమస్యలను లేవనెత్తుతూ, సంకెపల్లి వంటి గ్రామాల్లో పిసిసి అధ్యక్షుడి హోదాలో వచ్చి రాత్రి పూట బస చేసి, ?5.04 లక్షల పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 2005-06లో కాంగ్రెస్ హయాంలోనే ఈ ముంపు గ్రామాల సమస్యలు ప్రారంభమయ్యాయని, 2014 వరకు ఉన్నా ఏమీ పరిష్కరించలేదని ఆరోపించారు. 2014 తర్వాత కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ముంపు బాధితులకు గరిష్ట స్థాయిలో పరిహారం, ఇళ్ల స్థలాలు , నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో ప్రతిపాదనలు పెట్టినా, అప్పర్ మానేరు బాధితుల గురించి కానీ, పరిహారం చెల్లింపుల గురించి కానీ ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. ముంపు గ్రామాల నిరుద్యోగ యువతకు, మహిళలకు కుటీర పరిశ్రమలు పెడతామని ఇచ్చిన ఎన్నికల హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాలని నిలదీశారు. తన వ్యాపార ఆస్తులపై చేసిన విమర్శలకు బదులిస్తూ, కేటీఆర్ 2010 నాటి ఇంటర్వ్యూలోనే తాను సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హోటల్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నానని పారదర్శకంగా చెప్పారని తెలిపారు. కానీ, 3 ఏళ్లలోనే తమ ఆస్తులు ఎలా పెరిగాయో ప్రజలంతా గమనిస్తున్నారని, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన ఆస్తుల పెరుగుదలపై కూడా సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. తమ సభలకు లక్షలాది మంది ప్రజలు వస్తే ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ నేతలు అనడం విడ్డూరంగా ఉందని, ఇంటెలిజెన్స్ రిపోర్టు ప్రకారం అక్కడ వచ్చింది కేవలం 25 వేల మంది మాత్రమేనని, అందులోనూ వేములవాడ నియోజకవర్గం కంటే పక్కన ఉన్న కామారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాల నుంచి తీసుకువచ్చిన వారే ఎక్కువని ఎద్దేవా చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రుద్రంగి, శ్రీపాద ఎల్లంపల్లి, నర్మాల, మిడ్ మానేరు కాలువల పనులతో పాటు సురంపేట ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ ప్రక్రియలను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మిడ్ మానేరు ద్వారా మల్కపేట రిజర్వాయర్‌ను నింపి, చెరువులను నీటితో నింపడం ద్వారా రైతులకు ఉపాధి, సాగునీరు అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నుంచి తప్పుకోకుండా, చిల్లర రాజకీయాలు పక్కనబెట్టి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా సాగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**వేములవాడ, అక్టోబర్ 3 (జనంసాక్షి):**



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉత్కంఠ బరితంగా సాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు ఉత్సాహంగా సాగాయి. వివిధ జిల్లాల నుంచి హాజరైన బాలురు, బాలికల జట్లు పక్కా వ్యూహాలతో తలపడటంతో ప్రతీ మ్యాచ్ ఆసక్తికరంగా మారింది.పోటీలను తిలకించేందుకు ప్రేక్షకులు, క్రీడాభిమానులు భారీగా తరలివచ్చారు. క్రీడాకారుల సవాలు కూతలు, ప్రేక్షకుల ఈలలు, కేరింతలతో మైదాన ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు ఉత్సాహంగా జట్లను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




## కోనరావుపేటలో ఘనంగా జంతు పరిరక్షణ వారోత్సవాలు

కోనరావుపేట(జనంసాక్షి):
జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా కోనరావుపేట మండలంలో గురువారం అటవీ రేంజ్ అధికారి మాధవి సెక్షన్ అధికారి బీర్బల్ఆధ్వర్యంలో గ్రామాలలోవిస్తృత అవగాహనకార్యక్రమాలునిర్వహించారు. అడవులను కాపాడడం, వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని చాటిచెబుతూ ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు జంతు పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అడవుల్లో అక్రమ వేటను అరికట్టాలని, వన్యప్రాణులకు హాని కలిగించవద్దని, పర్యావరణ సమతుల్యతకు జంతువుల పరిరక్షణ ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. గ్రామస్తులు అటవీ సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### అదనపు కట్నం వేధింపులకు తాళలేక వివాహిత ఆత్మహత్య

**- బాపుసాయిపేటలో విషాదం**

**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట మండలం బాపుసాయిపేటలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గెంటే రేణ (32) అదనపు కట్నం వేధింపులు తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి అక్క గడ్డం మమత అందించిన ఫిర్యాదు ప్రకారం... రేణకు 15 సంవత్సరాల క్రితం గెంటే ప్రశాంత్‌తో పెద్దల సమక్షంలో వివాహమైంది. కాగా, గత నాలుగు నెలలుగా భర్త ప్రశాంత్‌తో పాటు అత్త కొమురవ్వ, ఆడబిడ్డ పద్మ అదనపు కట్నం తెవాలంటూ తీవ్రంగా వేధించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి అక్క ఫిర్యాదు మేరకు ఎస్సై రామ్మోహన్ కేసు నమోదు చేయగా, సీఐ రవీందర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు వేగవంతం చేశారు.

### జాతీయస్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అందుకున్న వీణవంక మండల లక్కాకుల శ్రీనివాస్

**వీణవంక అక్టోబర్ 4 (జనం సాక్షి)**
వీణవంక మండలంలోని మొదటిసారిగా జాతీయస్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు పొందిన లక్కాకుల శ్రీనివాస్,సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ వారు నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్ లో హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన లక్కాకుల శ్రీనివాస్ కి రాజీజూ ష్ట్రఎ తీతిఎఎనీని అవార్డు,వెయ్యి రూపాయల నగదు బహుమతి అందుకోవడం జరిగింది. హైదరాబాదులో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో భాగంగా రాజీజూ ఫౌండర్ ఎం సి శేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగినది. గత 16 సంవత్సరాలుగా వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో అనుభవం కలిగిన శ్రీనివాస్ వీణవంక మండల స్థాయిని జాతీయ స్థాయి వరకు చేర్చినందుకుగాను వీణవంక మండల అధ్యక్షుడు సంగెం మోహన్,పలువురు అభినందనలు వ్యక్తం చేశారు . హిమ్మత్ నగర్ గ్రామవాసి జాతీయస్థాయిలో అవార్డు తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్వాహవులకు తమ కుటుంబ సభ్యులకు తనకు సహకరించిన మిత్రులకు,పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## గవర్నర్ కోటాలో రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

**- మాదిగ హక్కుల దండోరా పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్**

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**



గవర్నర్ కోటాలో ప్రముఖ వైద్యుడు, ప్రజాసేవకుడు డా. పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని మాదిగ హక్కుల దండోరా పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, నీరుకుళ్ల గ్రామ సర్పంచ్ కాంపల్లి సతీష్‌కుమార్ కోరారు. ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన రామకృష్ణ, పార్టీ కోసం ఏళ్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కేసులు ఎదురైనా కాంగ్రెస్‌ను వీడలేదన్నారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా లేఖలు ఇచ్చారని పేర్కొన్నారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తున్నారని తెలిపారు. పార్టీ పట్ల ఆయన నిబద్ధత, ప్రజాసేవను గుర్తించి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు.

## ప్రతి ఒక్కరు ,ప్రాథమిక హక్కులచట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**



జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్. అక్టోబరు,3( జనం సాక్షి) ప్రతి ఒక్కరూ ప్రాథమిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. కాట్నపల్లి రైతు వేదికలో శనివారం ఆయన ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన ఉంటే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండటంతో పాటు తమ హక్కులను కాపాడుకోవచ్చున్నారు. సమాజంలోని పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయసేవాధికార సంస్థలు పనిచేస్తున్నాయని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివాదాలు తలెత్తినప్పుడు చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలని, న్యాయస్థానాలు అందరికీ సమాన న్యాయం అందించేందుకు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ రైతుల హక్కులు, రక్షణకు సంబంధించిన చట్టాలు, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్, మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నార మనోహర్, న్యాయవాదులు పెగడ శ్యామ్‌సుందర్, సామల రాజేంద్రప్రసాద్, గుడ్ల వెంకటేష్, ఆకారపు రామకృష్ణారెడ్డి, ఆనందరావు ఉపసర్పంచ్ దాసరి రాయమల్లు, ఏఈఓలు రాజు, ప్రశాంత్, అనుష,పద్మ, రవితేజతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అభిలాష్ జన్మదిన వేడుకలు

**- వికలాంగులకు అన్నదానం**

**సుల్తానాబాద్,అక్టోబర్ 03 (జనంసాక్షి) :**



సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో శనివారం కొమురవెల్లి లక్ష్మీ భాస్కర్ దంపతుల చిన్న కుమారుడు అభిలాష్ (యు.ఎస్.ఎ ) పుట్టినరోజు సందర్భం గా మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం జరిగింది,,, ఈ సందర్భంగా వికలాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ అభిలాష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పీటిసి డాక్టర్ అయిల రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్మదినాన్ని, పెళ్లిరోజులను పురస్కరించుకొని వికలాంగులకు అన్నదానం చేయడం, వారి మధ్య వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమం లో కందుకూరి ప్రకాష్ రావు ( పెద్దన్న ), తాటిపల్లి భూపతి, కత్తెర్ల చందర్,ముంజ శ్రీనివాస్ ,నందాల శ్రీనివాస్, కొమురవెల్లి హరీష్ , గజ బింకర్ భరత్, దేశెట్టి రమేశ్, వికలాంగుల కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆప్టిట్యూడ్ పరీక్షలో నలందకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు



ఆర్మూర్,అక్టోబర్ 3(జనంసాక్షి): ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు ఈ అభ్యస అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య చాణక్య బిజినెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయి ప్రతిభను చాటారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 నుంచి 100 పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా నలంద హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు.ర్యాంకులు సాధించిన వారిలో 9వ తరగతికి చెందిన అన్నాల హృదయ శ్రీ స్టేట్ రెండవ ర్యాంకు సాధించింది. నాలుగవ తరగతికి చెందిన ఫిజా రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు,ఆరవ తరగతికి చెందిన ఆర్యన్,మోక్షిత్,ఎనిమిదవ తరగతికి చెందిన లక్ష్మీ సుదీక్ష, ప్రీతి రెడ్డి,రిషక,రిత్విక,కోమలి,స్ఫూర్తి రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు సాధించారు.ఆరవ తరగతికి చెందిన రాజ్ కుమార్,ప్రాచి,ఎనిమిదో తరగతికి చెందిన నందీష్ రాష్ట్రస్థాయి ఐదవ ర్యాంకులు సాధించారు.ఆరవ తరగతికి చెందిన శశి కుమార్, యస్విక్,శ్రీ హర్ష,ఎనిమిదవ తరగతికి చెందిన తమస్వి రాష్ట్రస్థాయి ఆరవ ర్యాంకు సాధించారు.ఏడవ తరగతికి చెందిన విలక్షణ,హర్షిక రాష్ట్రస్థాయి ఏడవ ర్యాంకును సాధించారు.ఆరవ తరగతికి చెందిన శ్రీహర్ష, ఏడవ తరగతికి చెందిన హరిత,సింధుజ,9వ తరగతికి చెందిన హేమశ్రీ,లాస్య రాష్ట్రస్థాయి ఎనిమిదవ ర్యాంకు సాధించారు.ఆరవ తరగతికి చెందిన వరూధిని,ఏడవ తరగతికి చెందిన తన్మయశ్రీ,ఎనిమిదవ తరగతికి చెందిన సంగమిత్ర,9వ తరగతికి చెందిన పి.సుఖేష్ణ రాష్ట్రస్థాయి 9వ ర్యాంకు సాధించారు.ఆరవ తరగతికి చెందిన చాతుర్య,దేవాంషిక,ఏడవ తరగతికి చెందిన సాన్విత రాష్ట్రస్థాయి 10వ ర్యాంకు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను నలంద హైస్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో 7 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని ప్రభుత్వ విప్ తెలిపారు. మహిళలు రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా మరిన్ని ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 15,715 స్వశక్తి సంఘాలకు రూ.33.42 కోట్ల మేర రుణాలు అందించామని వివరించారు.మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు బీమా భరోసా కూడా కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో సహజ మరణానికి రూ.30 వేల వరకు, ప్రమాద మరణానికి రూ.70 వేల వరకు బీమా సౌకర్యం ఉండేదని, అనంతరం ఈ పథకం నిలిచిపోయిందని చెప్పారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం సహజ మరణం సంభవించిన మహిళలకు రూ.2 లక్షల రుణ బీమా, ప్రమాదవశాత్తు మరణించిన మహిళలకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తోందన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 99 మంది మహిళలు సహజ మరణం చెందగా వారి కుటుంబాలకు రూ.75 లక్షల మేర రుణ బీమా ప్రయోజనం అందించామని, ఆరుగురు మహిళలు ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాలకు రూ.60 లక్షల ప్రమాద బీమా అందించామని ప్రభుత్వ విప్ తెలిపారు. ప్రతి మహిళా సమావేశంలో ఈ వివరాలను తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఐకెపి కేంద్రాలను స్వశక్తి సంఘాల మహిళలు నిర్వహిస్తున్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ఐకెపి,కేంద్రాల నిర్వహణలో ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని సూచించారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో పరిస్థితులు ఉన్నాయని, దీంతో నీటి లభ్యతపై ప్రభావం పడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంచి వర్షపాతం నమోదైనప్పటికీ గత సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. ఇతర జిల్లాల్లోని చిన్న చెరువుల్లో కూడా నీటి లభ్యత తక్కువగా ఉందని చెప్పారు. గత యాసంగిలోనే గ్రామాల్లోని చెరువులను నింపేందుకు ప్రభుత్వం నీటిని విడుదల చేసిందని తెలిపారు.ఈ యాసంగిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ సూచించారు. ఆయిల్‌పామ్, కూరగాయలు, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసుకోవాలని కోరారు. వచ్చే సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిస్తే వరి సాగు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

– మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత – జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. స్వశక్తి సంఘాల మహిళలకు రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, జిల్లాలో ఇప్పటివరకు ఆరుగురు సభ్యులు ప్రమాదాల్లో మరణించగా వారి కుటుంబాలకు రూ.60 లక్షల బీమా అందించామని తెలిపారు. సహజ మరణం సంభవించిన మహిళలకు రూ.2 లక్షల రుణ బీమా సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు.మహిళలకు విహబ్, పెట్రోల్ పంపులు తదితర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. మంథనిలో టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, గత మూడు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాల విధానాన్ని తిరిగి అమలు చేస్తున్నామని చెప్పారు. స్వశక్తి సంఘాల మహిళలకు సుమారు రూ.33 కోట్ల మేరకు వడ్డీ రాయితీ ప్రయోజనం అందించామని తెలిపారు. వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు.

– టీ ఏ ఎస్.కె,ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన.



మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు టాస్క్ ద్వారా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో సుమారు 3,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించగా, వారిలో సుమారు 60 శాతం మంది మహిళలేనని చెప్పారు. డిగ్రీ, పీజీ చదివిన మహిళలను గుర్తించి వారికి రుణాలు అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్లి ఉద్యోగం చేయలేని మహిళలకు జిల్లాలోనే వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

– ఒంటరి మహిళలకు ఆయిల్‌పామ్ సాగులో ప్రత్యేక ప్రోత్సాహం : ఒంటరి మహిళలకు ప్రత్యేకంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ అందిస్తుండగా, మిగిలిన 10 శాతం వాటాను కూడా జిల్లా యంత్రాంగం భరించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మరిన్ని కొత్త మార్గాలను సూచిస్తే వాటిని కూడా ప్రోత్సహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, డీఆర్‌డీఓ కాళిందిని, అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, సర్పంచులు కోదాటి సాయికిరణ్, గుండేటి దేవేందర్, కాంపల్లి సతీష్ కుమార్, పోచంపల్లి చిన్నయ్య, శ్రీరంగారావు, వీరగోని రమేష్ గౌడ్, డి ఆర్ డి ఓ కాళిందిని, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ బషీరుద్దీన్, తో పాటు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్వశక్తి సంఘాల మహిళలు, తదితరులు ,పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఓట్ల గల్లంతు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 జనం సాక్షి:**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఓట్ల గల్లంతు జరిగిందని ఇందూరు సేవ సమితి ప్యానల్ సభ్యులు ఆరోపణ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ గతంలో మెంబర్షిప్ చేసుకున్న వారి పేర్లు తొలగించడం జరిగిందని శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ , రెడ్ క్రాస్ సొసైటీ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు కు శనివారం ఇందూరు సేవా సమితి ప్యానల్ ఆధ్వర్యంలో పోతాన్కర్ లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 – 07 లోని సభ్యత్వం తీసుకున్నప్పటికీ, సభ్యతని తొలగించారని ఇలా ఇంకాను ఎన్ని సభ్యత్వాలు తొలగింపు జరిగిందోనని అన్నారు. అంతే కాకుండా ఇందూర్ సేవాసమితి ప్యానల్ వారు పర్యవేక్షణలో తెలిన అంశాలు మెంబర్షిప్ లు అసోసియేషన్ అనే పేర్లతో రసీదు చేయడం జరిగిందని వాటిని ఇప్పటివరకు గుర్తించి సరైన సభ్యత్వాన్ని సర్దుబాటు చేయలేరని, అదేవిధంగా కొందరు వ్యక్తులకు కాకుండా సంస్థ లకు సభ్యత్వం ఇవ్వడం జరిగిందని ఆరోపణ చేశారు. అంతే కాకుండా ఓటు హక్కు తొలగించబడిన సభ్యులకు వారి పేర్లు ఎందుకు ఓటర్ల జాబితాలో లేదో తెలుసుకునే అవకాశం కల్పించాలని , ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల్లో ఓటర్ల జాబితా నుండి అత్యంత కీలకమైన అర్హత కలిగిన సభ్యుల పేర్లు అన్యాయంగా తొలగించబడినవి అని, ఎన్నికల ప్రక్రియపై సభ్యుల విశ్వాసాన్ని కాపాడడానికి అవసరమని వివరించారు. ఈ అంశంపై తక్షణ విచారణ జరిపి వాస్తావలను నిర్ధారించి అర్హత కలిగిన సభ్యులను ఓటు హక్కు కల్పించే విధంగా చూడాలని కోరారు.

## టీకే రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ విజయరమణారావు

### - చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి



**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :**
సుల్తానాబాద్‌కు చెందిన టీవీ9, సిటీ కేబుల్ సీనియర్ జర్నలిస్ట్ టీకే రమేష్ ఇటీవల గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సుల్తానాబాద్‌లోని రమేష్ స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, రమేష్ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా రమేష్ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,కాంగ్రెస్ నాయకులు,పత్రికా విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియలో ఘనంగా 'అకాడమిక్ ఎన్రిచ్‌మెంట్ ప్రోగ్రామ్'

**ఆర్మూర్,అక్టోబర్ 3(జనంసాక్షి):**



క్షత్రియ జూనియర్ కళాశాల ఐఐటి – జేఈఈ, నీట్ నీట్ అకాడమీలో అధ్యాపకులు,విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'అకాడమిక్ ఎన్రిచ్‌మెంట్ ప్రోగ్రామ్ ను "టుగెదర్ ఫర్ ఎ బ్రైటర్ ఫ్యూచర్" అనే నినాదంతో అత్యంత కోలాహలంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ గౌరవ అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యా సంస్థ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యతో పాటు పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త,కెమిస్ట్రీ సీనియర్ లెక్చరర్ డాక్టర్ కోటేశ్వరరావు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఐఐటి – జేఈఈ,నీట్ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన మెరుగైన ప్రణాళికలు,సులభతర బోధనా పద్ధతులు,స్టడీ టెక్నిక్స్‌పై ఆయన విద్యార్థులకు, అధ్యాపకులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ భిక్కనూరు మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టాలి:బి.ఆర్.ఎస్ పార్టీ ధర్నా

### పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్య ధోరణి



**భిక్కనూరు అక్టోబర్ 03 (జనం సాక్షి ):** భిక్కనూరు మండల కేంద్రానికి మంజూరైనటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నాలపై బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చౌరస్తాలో తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ విషయంలో గ్రామ ప్రజల సమక్షంలో గ్రామసభలో సైతం గ్రామపంచాయతీ పాలకవర్గం పాలాభిషేకం చేసి మండల కేంద్రంలో నిర్మాణం చేపడతామని ప్రజలను నమ్మించేలా చేసిన నాయకులు. ఇప్పుడు స్కూలు తరలిపోయే పరిస్థితి వచ్చిన ఎందుకు మౌనంగా ఉంటున్నారు అని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాల్సిన పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని భిక్కనూరు మాజీ సర్పంచ్ తునికి వేణు ముదిరాజ్ మండిపడ్డారు.

**పాలాభిషేకాలు చేసి చేతులు దులుపు కోవడమేనా?**

ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైన సమయంలో పాలాభిషేకాలు చేసి సంబరాలు నిర్వహించిన నాయకులు ఇప్పుడు అదే స్కూలు భిక్కనూరు మండల కేంద్రం నుండి తరలిపోయే పరిస్థితి ఏర్పడితే ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఇది మీఅసమర్థ పాలనకు నిదర్శనం అని మండిపడ్డారు. గ్రామ ప్రజలను నమ్మించి పాలన చేయడం ముఖ్యం కాదు. మీకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు సత్తాఉంటే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భిక్కనూరు మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూలు భిక్కనూరు మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టే వరకు పోరాడుతామని, అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె మహేందర్ రెడ్డి, రామేశ్వర్ పల్లి మాజీ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి,నాగర్తి భూమి రెడ్డి,బోండ్ల రామచంద్రం, సరస్వతి ప్రభాకర్, బోడపుంటి నరేష్,అంబల్ల మల్లేశం,వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టం మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 జనం సాక్షి:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఫోక్సో చట్టం మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగవ అదనపు కోర్టు జడ్జి దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ ఫోక్సో చట్టం, మదక ద్రవ్యాల మరియు సైబర్ నేరల వంటి అంశాల గురించి ప్రతి ఒక్కరికీ చట్టలు వాటి శిక్షల పట్ల అవగాహన కలిగిస్తూ మీకు అవగాహన ఉండాలని అన్నారు. అదే కాకుండా పి పి టి ద్వారా ప్రతి విద్యార్థినికి అర్థం అయ్యేలా అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఒకటే ఆలోచన ఉండాలనీ, తల్లితండ్రులను సమాజం లో గౌరవంగా ఉంచేలా చూడాలని.బాగా చదువుకోవాలని అన్నారు. అంతే కానీ ఇతర సమస్యల పైన ఒక్క సారి కోర్టు మెట్లు ఎక్కినట్లయితే వారి జీవితం నష్ట పోతారు అన్నారు.ప్రతి తల్లితండ్రులు ఒకసారి ఎక్కడైనా తలదించుకునే పరిస్థితి వస్తె భౌతికంగా బ్రతికి ఉన్న నిజానికి వారు చనిపోయినట్లు అని అర్థం అన్నారు.గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ పి రామ్ మోహన్ ఈ యొక్క కార్యక్రమన్నీ ఉద్దేశించి మాట్లాడినారు ,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా మా యొక్క కళాశాల విద్యార్థులకు న్యాయ శాఖ ద్వారా ఉచిత న్యాయ సలహాలు మరియు చట్టాల గురించి ఎన్నో విషయాలు తెలియజేసినందుకు సంతోషిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమారు సుబేదార్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏ నారాయణ అడ్వకేట్ ప్రతిభ, అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

## కుర్థల్ పేట్‌లో శ్మశానవాటిక రహదారికి మరమ్మతులు



**జనం సాక్షి, సిరికొండ అక్టోబర్ 3 :** సిరికొండ మండలం కుర్థల్ పేట్ గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లే రహదారి మరమ్మతు, చదును పనులు చేపట్టారు. వర్షాకాలంలో రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ నిధులతో పనులు చేపట్టారు.ట్రాక్టర్లు, జేసీబీ సహాయంతో మట్టిని తరలించి రహదారిని చదును చేస్తున్నారు. ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతంగా ఉండేలా అవసరమైన మరమ్మతు పనులను కొనసాగిస్తున్నారు.కుర్థల్ పేట్ గ్రామ సర్పంచ్ గాండ్ల నవనీత సతీష్ పటేల్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. శ్మశానవాటికకు వెళ్లే మార్గంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారిని సౌకర్యవంతంగా మార్చేందుకు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## మూల్యాంకనం ప్రారంభం

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 03 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 9వ తరగతి సమగ్ర మూల్యాంకనం (ఎస్ఏ-1) ప్రక్రియ మండల వనరుల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైంది. మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అధికారికంగా ప్రారంభించారు. మూల్యాంకన ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల, పరీక్షల కేంద్రం ఇంచార్జీ నాగ్నాథ్, ఎగ్జామినర్లు, సీఆర్పీ గోపాల్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక చికిత్స సౌకర్యాలు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 జనం సాక్షి:** యశోద హాస్పిటల్‌లోని క్యాన్సర్ విభాగం రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన, సమగ్ర క్యాన్సర్ చికిత్సలను అందిస్తుందని యశోద ఆసుపత్రి క్లినికల్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని అన్నారు . శనివారం జిల్లాకేంద్రంలోని యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక పరీక్షల ద్వారా ప్రతి రోగికి సరైన చికిత్స ప్రణాళికను తయారు చేస్తామన్నారు.క్లిష్టమైన కేసులను వివిధ విభాగాల నిపుణులైన వైద్యులతో కలిసి చర్చించి, ఉత్తమ చికిత్సను నిర్ణయిస్తామన్నారు . కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ, కార్ -టీ సెల్ థెరపీ వంటి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితులను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు.రోగుల సౌకర్యం కోసం డే-కేర్ కీమోథెరపీ సేవలు అందిస్తామని, అవసరమైనప్పుడు రోబోటిక్ సర్జరీ, హిపెక్ వంటి ఆధునిక చికిత్సలు కూడా అందిస్తామన్నారు..ఆధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల సహకారంతో ప్రతి క్యాన్సర్ రోగికి సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీరాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు సేవా సమితి ప్యానల్ కు రిటైర్డ్ ఎంప్లాయిస్ పూర్తి మద్దతు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 జనం సాక్షి:**
రెడ్ క్రాస్ ఎన్నికల సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్స్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని రిటైర్డ్ ఉద్యోగస్తులను ఇందూరు సేవా సమితి కలిసి మా ప్యానల్ కు సహకరించాలని కోరడంతో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున రిటైర్డ్ ఉద్యోగులందరూ ఇందూరు సేవా సమితి ప్యానల్ కు పూర్తి మద్దతు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగస్తులు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఎన్నికలు గత 30 సంవత్సరములుగా ఇప్పటివరకు ఎప్పుడు ఎన్నికలు నిర్వహించలేరని, కొందరు వ్యక్తులే వారు వారికి అనుగుణంగా పదవులలో కొనసాగారని తెలిపారు. ఆసక్తి గలవారు స్వచ్ఛందంగా సేవ చేసే వారికి మద్దతు పలకడం లో మా వంతు సహకారంగం అందిస్తామని, ఇప్పటివరకు రెడ్ క్రాస్ ఎన్నికలు నిర్వహించకుండా వారికి అనుగుణంగా ఉన్నవారే కమిటీని ఏర్పాటు చేసుకొని, సామాన్య మానవులకు సేవా అందించకపోవడం పైన రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రెడ్ క్రాస్ ఒకటి ఉంది అని సమాజానికి తెలిసింది అంతే కాకుండా సమాజానికి అవసరమైన సేవలు అందించేందుకు ముందు ఉందని, మీ వంతుగా కృషి చేయడం సంతోషకరమైన విషయమే అని అదేవిధంగా సమాజం నుండి కూడా సరైన వారికి మద్దతు పలుకుతూ నూతన కమిటీకి సహకరించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ కోరారు



# బీడీ కార్మికుల నుంచి రూ.10 అదనపు వసూళ్లా?

## దేశాయి బ్రదర్స్‌పై చర్యలు తీసుకోవాలి.. లేబర్ అధికారుల తీరుపై విచారణ జరపాలి



**సిరికొండ అక్టోబర్ 3 జనం సాక్షి :** బీడీ కార్మికుల నుంచి వెయ్యి బీడీలకు రూ.10 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాయి బ్రదర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్, రాజకీయ బీడీ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌కు వినతిపత్రం అందజేశారు.

జేఏసీ కన్వీనర్ అన్వేష్ రెడ్డి, వి. ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో సుమారు ఏడు లక్షల మంది బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా మహిళా కార్మికులు బీడీలు చుట్టి కుటుంబాలను పోషించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే పని దినాలు తగ్గిపోవడంతో ఆదాయం పడిపోయిందని, దీనికి తోడు అదనపు వసూళ్ల ఆరోపణలు కార్మికులపై మరింత ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు.దేశాయి బ్రదర్స్ యాజమాన్యం వెయ్యి బీడీలకు రూ.10 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నట్లు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.కార్మికుల సమస్యలపై చర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, వీటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఫిర్యాదులపై తూతూమంత్రంగా కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
పోరాటానికి మద్దతు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ బీడీ కార్మికుల పోరాటానికి మద్దతు ప్రకటించారు. కార్మికులపై జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వారికి అండగా ఉంటానని తెలిపారు.

## మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పొడిగింపు

**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్**

**- బీసీ,ఈబీసీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :**



మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం 2026 ఆగస్టు/సెప్టెంబర్ దశకు సంబంధించిన దరఖాస్తుల సమర్పణ గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సెప్టెంబర్ 30తో ముగియాల్సిన దరఖాస్తుల గడువును అక్టోబర్ 15, 2026 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.విదేశాల్లో మాస్టర్స్, డాక్టరల్ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అర్హత కలిగిన బీసీ, ఈబీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరులు కలిపి రూ.5 లక్షల కంటే తక్కువగా ఉండాలని, దరఖాస్తు సమయంలో అభ్యర్థి వయస్సు 35 సంవత్సరాలు దాటకూడదని తెలిపారు. డిగ్రీలో 60 శాతానికి పైగా మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు.అదేవిధంగా జి ఆర్ ఈ లో 260 మార్కులు లేదా జీ మాట్ లో 500 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో నిర్దేశిత మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. టి ఓ ఇ ఎఫ్ ఎల్ లో 60 మార్కులు లేదా ఐ ఇ ఎల్ టి ఎస్ లో 6.0 బ్యాండ్ లేదా పి టి ఇ లో 50 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో అర్హత సాధించి ఉండాలని పేర్కొన్నారు.అర్హత కలిగిన విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రిజిస్ట్రేషన్,దరఖాస్తు విధానం,అర్హతలు, ఇతర పూర్తి వివరాల కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ తెలంగాణఇపాస్ సీజ్ గౌ ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి సతీష్ కుమార్**

**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :**

డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి సతీష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రేంజ్, మంథని రేంజ్ సిబ్బంది పెద్దపల్లి పోలీస్ తో కలిసి సంయుక్తంగా పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు.వేటకు ఉపయోగించు వలలు క్లచ్ వైర్లు జాలీలు ఉచ్చులు కత్తులు ఇనుప కేజులు నైలాన్ తాళ్ళు, బైండింగ్ వైర్ లు సీజ్ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎవరైనా అక్రమంగా అడవిలో వన్యప్రాణులను వేటాడితే వేటాడిన వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్ హెచ్చరించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ ఆర్ ఓ టి. సతీష్ కుమార్ తో పాటు ఎం వినయ్ నాయక్ అటవీ క్షేత్ర అధికారి మంథని డిప్యూటీ రేంజ్ అధికారులు పి దేవదాస్, ఎన్ రమేష్ ,జే తిరుపతి, జి కొమురయ్య, సెక్షన్ అధికారులు ఎస్డి రహమతుల్లా,ఎం నరసయ్య, హెచ్ మంగీలాల్ ,ఎండి అమిరుద్దీన్,రవి, ముదస్సర్ షా బీట్ అధికారులు జి.రామ్మూర్తి ఎస్ మెగరాజ్, పవన్ ,ప్రదీప్, తిరుపతి,వ ాధురి, రంజిత,శ్రీకాంత్,అక్తర్ పాషా,రామ్ సింగ్ పాల్గొన్నారు.







## ఖో ఖో అండర్-17 స్టేట్ లెవెల్ పోటీలకు గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపిక

**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :**

పెద్దపల్లి గాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న అట్ల వినయ్ కుమార్ అండర్-17 ఖో ఖో రాష్ట్రస్థాయి, అక్టోబర్ 14వ తేదీన సరూర్ నగర్ హైదరాబాదులో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ వినయ్ కుమార్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, నలుగురితో కలిసి పనిచేయడం, జట్టు స్ఫూర్తితో ముందుకు సాగడం అలవడుతుందని తెలిపారు. క్రీడల్లో నేర్చుకునే ఈ లక్షణాలు విద్యార్థులు భవిష్యత్తులో జీవితంలోని వివిధ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపికైన అట్ల వినయ్ కుమార్‌ను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ అభినందించి, పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## పెద్దపల్లిలో బి ఆర్ ఎస్ వర్గ పోరు

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల సమావేశం లో ఒకరిపై ఒకరు కుర్చీలతో దాడి**



**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన నియోజకవర్గ బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో వర్గ పోరు బట్టబయలైంది.శనివారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ సమావేశానికి నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకులు గంట రాములు యాదవ్, దాసరి ఉష లతో పాటు ఇతర నాయకులను ఆహ్వానించలేదని ఆగ్రహించిన బీసీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు.దాసరి మనోహర్ రెడ్డి వర్గానికి చెందిన కొంతమంది నాయకులు వారితో వాగ్వాదానికి దిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. కుర్చీలను విసిరేసుకున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను శాంతింప చేసి పంపించారు. దాసరి మనోహర్ రెడ్డి ఒంటెద్దు పోకడల వల్ల నియోజకవర్గంలో పార్టీ పూర్తిగా లేకుండా పోయే పరిస్థితి వచ్చిందని పలువురు ఆరోపించారు.ఓడిపోయినా కూడా బీసీల అభిమానాన్ని మాజీ ఎమ్మెల్యే పూర్తిగా దెబ్బతీస్తున్నాడని ఇలా చేస్తూ పోతే పార్టీ పూర్తిగా పెద్దపల్లి లో లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### గాయత్రి విద్యానికేతన్ విద్యార్థి కే. గౌతమ్‌కు వాలీబాల్ లో సిల్వర్ మెడల్

**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఇటీవల సుల్తానాబాద్ లో నిర్వహిచిన జిల్లా స్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లి కీ చెందిన కే. గౌతమ్ ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ పొందాడు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్, గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి గౌతమ్‌ను అభినందించి, అతని విజయాన్ని ప్రశంసించారు.అలాగే ప్రిన్సిపాల్ విజయేందర్ పి ఈ టి మహేందర్ ,గౌతమ్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జూనియర్ కళాశాల కాంప్లెక్స్ లో కిరాయి షాటర్స్ అద్దె తీసుకున్న వారికి రిజిస్ట్రేషన్ కు సహకరించి మరొక సారి అవకాశం కల్పించిన కలెక్టర్‌కు పాలాభిషేకం

**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :**



జూనియర్ కళాశాల కాంప్లెక్స్‌లో గతంలో షాపర్లను కిరాయికి తీసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి షాపర్లను రిజిస్ట్రేషన్ చేసి అందించేందుకు చర్యలు తీసుకున్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పల్లె సదానందం మాట్లాడుతూ,జూనియర్ కళాశాల కాంప్లెక్స్‌లో షాపర్లను గతంలో కిరాయికి తీసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా షాపర్లకు సంబంధించిన సమస్యను ఎదుర్కొంటున్న వారికి కలెక్టర్ తీసుకున్న చర్యలతో ఉపశమనం లభించిందని పేర్కొన్నారు.షాపర్ల విషయంలో తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్‌కు పల్లె సదానందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు.అలాగే ఈ సమస్యను ప్రజల దృష్టికి తీసుకురావడంలో, సంబంధిత విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సహకరించిన పత్రికా మిత్రులకు పల్లె సదానందం కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న మీడియా ప్రతినిధుల సేవలను ఆయన అభినందించారు.గతంలో షాపర్లను కిరాయికి తీసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం ద్వారా వారి హక్కులకు భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్‌కు షాపర్ల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులు ఇదే విధంగా స్పందించాలని పల్లె సదానందం కోరారు.ఈ కార్యక్రమంలో షాపర్ల ప్రతినిధులు, స్థానికులు, పత్రికా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.మోర మనోహర్ ,బండ కరుణాకర్, పెండ్యాల కుమార్ ,తాళ్ల లక్ష్మణ్, శానగొండ సంపత్ కుమార్, వెంకటేష్, కొండ్రా మనోహర్, అబిలాష్, ఫరూక్ షాప్,యజమానులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్,పెద్దపల్లి టౌన్ పోలీసుల మెరుపు దాడి.. పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

**పెద్దపల్లి,అక్టోబర్ 03(జనంసాక్షి) :**



రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, 02-10-2026న పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూమ్‌నగర్ ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి అక్రమంగా మూడు ముక్కలాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి.శ్రీనివాసరావు నేతృత్వంలో ఎస్ఐ దీకొండ రమేష్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మరియు పెద్దపల్లి టౌన్ పోలీసులు కలిసి భూమ్‌నగర్‌లో సంయుక్తంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో మూడు ముక్కలాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 52 ప్లేయింగ్ కార్డులు, రూ.28,120/- నగదు,07మొబైల్ ఫోన్లు మరియు 01 స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న వారిలో ఓ గ్రామ సర్పంచ్ ఉన్నట్లు సమాచారం..ఆరుగురు వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న వస్తువులతో సహా తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

## రైతుల చొరవతో పొలాల దారి శుభ్రత

**- ఎమ్మెల్యే రోడ్డు వేయించండి**

**- ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన కానరాని రోడ్డు**

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :** నారాయణపూర్ ఎస్సీ కాలనీ-ఉప్పరపల్లి మార్గంలోని పొలాల దారిని రైతులు సొంత ఖర్చుతో శుభ్రం చేయించారు. గతంలో ఆ రోడ్డును పునర్నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు విన్నవించుకున్న ఇంతవరకు రోడ్డు ను పట్టించుకోలేదని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పొలాల మధ్య ఉన్నటువంటి రహదారిని పునర్నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇరువైపులా పెరిగిన చెట్లు, రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని ట్రాక్టర్ ఫ్రంట్ బ్లేడ్‌తో తొలగించి చదును చేశారు. దీంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు దారి సుగమమైంది. నారాయణ,శంకరయ్య,రాజమల్లు,తదితరులు పాల్గొన్నారు.